


న్నడినెత్తిన సూర్యుడు మండిపోతున్నాడు కింద నేల కాలిపోతూంది. వేటుకాళ్ళు. గేయుని వస్త్రం, ఖద్దరు పై న వెలిసిన చొక్కా. ఖడీకాలు మోకాలు పై కు తు కు వే సి వు న్న కా గా పా సి న పై జాను జేబులో తన వయస్సుతో పెరుగుతున్న, ఎంత విదిలించినా రాయని, రాసినా బాగా అరిగిన పాళీ ఉన్న ఉంపేన కాటకాయంత అక్షరాలు పడే తను ఫస్టు ఫారం చదివే రోజుల్లో, వాళ్ళ నాయనమ్మ కొనిపించిన అల నాటి నల్లపిట్ట కలం చేతిలో ఏవో కొన్ని కాగితాలు, కొన్ని తెల్ల కాగితాలు ఒక వార్తాపత్రిక, పోస్టు బిళ్ళలు అంటించిన ఓ పొడుగాటి కవరు. ఉత్త కాళ్ళతో నడవలేక అటూ ఇటూ అడుగులేస్తూ, ఎండకు వేడెక్కి పెనంలాగున్న నేల పై అట్టులాగా మాడే తన పాదాలు పడే బాధ భరించలేక త్వరత్వరగా నీడ పట్టుకు చేరాలని ప్రయత్నిస్తూ, వూపిరి బిగపట్టి పూనికతో గబ గబ అడుగులు వేస్తూ, సాగిపోతూంది ఎండి బక్క చిక్కిన ఓ ఆకారం.

పది గజాల మేరలో ఓ పెద్ద కొట్టు కనిపించింది. దాని నీడకు చేరాడు. పాదం [illegible]. ఎగిరి గంతు వేశాడు. చిత్రంగా చూస్తూ పక్కున నవ్వింది ఎవరో కలిగిన వారి అబ్బాయి పారేసిన గోల్డ్‌ఫ్లాక్ సిగరెట్టు ముక్క. దానికంటే హీనంగా వుందా తన బ్రతుకు. ఏం చేస్తాడు గుటకలు మింగి ఓర్చుకున్నాడు. అలాగే కదిగ ఓ ప్రక్కగా నుంచున్నాడు.

ఎండలోంచి రావటం మూలాన చెమట బాగా పట్టింది. వేసంగి గాడ్పు ఒక విసురు విసరింది. అదే తను చెమటలో తడిసిన దేహానికి మలయ పవనంలా చల్లగా తగిలింది. అమ్మయ్యా! అనుకున్నాడు. ఎవరో ఆసామి ఆ కొట్లో ఓ గెల బేరంచేసి అరడజను అరటి పండ్లు కొంటున్నాడు. తన చూపు ఆ అరటిపండ్ల గెలమీదకు పోయింది. ఆశ లేసింది. చేయి చప్పున తడిమాడు పై జాను జేబులో ఇందాక పోస్టు ఆఫీసులో స్టాంపులు కొనగా మిగిలిన చిల్లర డబ్బులు మాట గుర్తొచ్చింది. జేబు తడుముకున్నాడు. జేబుకు చిల్లి వుంది గాబోలు చిల్లిలోంచి ఓ పావలా ఎక్కడో రాలి పోయింది. మిగిలిన ఓ బేడా, రెండు చిల్లికానులు పైకి తీశాడు. సంతోషంతో బేడా కొట్టువాని చేతిలో పెట్టి ఓ అణా అరటిపండ్లు యిమ్మన్నాడు. అణాకు రెండు ఇవ్వనా అన్నాడు చేయి చాచేడు. ఆకలితో మండిపోయే ఆ పూట, ఆ రెండు పండ్లూ విందు భోజనంలా ఆనందంగా ఆరగించేడు. తృప్తిపడ్డాడు. దాహం వేసింది. అర్ధణా పెట్టి సోడా తాగాలనిపించింది. ఛా! తప్పు

ఒక శుభ సమయంలో పోస్టు మ్యాన్ వచ్చి కవరిచ్చి వెళ్లాడు. కవరు చించి చదివి ఆకగా ఎదురు చూస్తున్న అమ్మకూ, లక్ష్మికీ, ఇంటర్వ్యూ వచ్చిందన్నాడు. అమ్మ ఉద్యోగం వచ్చిందని మురిసిపోయింది. లక్ష్మి కళ్లు వింతగా మెరిశాయి. చేతిలో చిల్లిగవ్వ లేదు. తను ఎంత వద్దంటున్నా లక్ష్మి తన కమ్మలు తీసియిచ్చింది.

వృధాగా ఖర్చు పెట్టగూడదని మనసుకు బుద్ధి చెప్పాడు. ఎదురుగావున్న కొళాయినీళ్ళతో దాహం తీర్చుకున్నాడు. మెల్లగా కదిలేడు. రోడ్డు ప్రక్క చెట్ల క్రింద నడుస్తూ వచ్చాడు. ఓ పెద్ద గేటు. గేటుదాటి వరండాలో ప్రవేశించాడు. బిళ్ళ జవాను ఎవరు నీవు? ఏం పని? అని కాస్త హెచ్చు స్థాయిలోనే అడిగేడు. మెల్లగా తన గోడు కాస్త చెప్పుకొని బ్రతిమాలాడు. "అయితే అటు కూర్చో" అనుమతించాడు బంట్రోతు. అయ్యగారు లోపల లక్ష్మిపూజ చేస్తున్నారు ఇందాక ఆ బైట వేచి వుండు. అయ్యగారు బైటకు వచ్చాక పిలుస్తాను అని అన్నాడు. ఎంతసేపు వేచివున్నా శ్రీవారి సాక్షాత్కారం అయ్యే యోగం కనిపించలా అటు ఇటు తిరిగి మెల్లగా ప్రక్కనున్న చిన్న కారు గారేజిలో అడుగు పెట్టేడు "కౌన్" అని ప్రశ్నించాడు డ్రైవరు సాబ్. ఇందాక తనగోడు విన్న బంట్రోతు అక్కడే కూర్చొని డ్రైవరుతో మరోఇద్దరు ప్యూన్సుతో కలిసి ఇష్టాగోష్ఠి సలుపుతున్నాడు. అతని సంగతి చెప్పేడు రాభాయ్ ఠా కూర్చో అని డ్రైవరు లోపలకు ఆహ్వానించేడు. కబుర్లు వింటూ అలానే కూలబడ్డాడు. గంటా, రెండు గంటలు గడిచాయి. లోపలనుండి బామ్మగారు ఓ పళ్ళెంలో ప్రసాదం తెచ్చింది, అందరికీ వరసాగ్గా పెడుతోంది. తనూ చేయి చాచేడు కొబ్బరి వడపప్పు చక్రపొంగలి

**శ్రీ నల్లంరెడ్డి**

కమ్మగా తిన్నాడు. వచ్చిన పని కాకపోయినా. నిం వస్తాను అయ్యగారు ఫోను చేస్తున్నారు. ఎప్పుడు ఫోనుచేసి ఎప్పుడు బైటకు వస్తారా అని వాకిలి కేసి చూస్తూ అలాగే కూలబడ్డాడు.

అరగంట దాటింది అయ్యగారు వచ్చారు వెళ్ళు అని బంట్రోతు ప్రెండు సార్లు అందించాడు. ఆఫీసర్ గారిచేత ట్రూ కాపీస్ పై సంతకాలు చేయించుకొని గబగబ పోస్టాఫీసుకు బైలుదేరాడు. వెళ్ళేసరికి పోస్టు కట్టేశారు. అది ఒక చిన్న గ్రామం. అక్కడ టపా రెండింటికే తీస్తారు. ఆ గ్రామానికి నాల్గు మైళ్ళల్లో టౌనువుంది అక్కడకెళ్ళి పోస్టుచేస్తే, ఈవేళ పోస్టు కోసే పడుతుంది. ఆ రోజు పోస్టు చేస్తేగాని ఎల్లుండి అందదు. లేకుంటే ఓ గడువు దాటిపోతుంది. తొందరగా వెళ్ళ వచ్చేందుకు కార్లు కూడా పోవు. కాలి బాటన వేళ గిట్ట పై నడచిపోవాలి. అప్పటికే చాలా ఆలస్యమైంది. ఇంకా ఆలస్యం అయితే టౌనులోకూడా టపా కట్టేస్తారేమో అనే భయంతో అన్నానికి యింటికైనా వెళ్ళకుండా నేరుగా నడక సాగించేడు టౌనుకు. టౌను పోస్టాఫీసు మెట్లు ఎక్కుతుంటే, అప్పుడే టపా తీయబోతున్నారు. బ్రతికాంరా బాబూ! అని ముందు కవరు పోస్టు వేశాడు. అమ్మయ్యా! అంటూ పోసిన చెమట తుడుచుకుంటూ అక్కడే ప్రక్క నీడ తీర్చు కున్నాడు. పది నిమిషాలు కూర్చునేసరికి సూర్యుడు అస్త మిస్తున్నాడు. పొద్దుపోతే చేలల్లో దారి కనిపించదు. ఎదురుగుండా వున్న అయ్యరు హోటల్లో అరకప్పు మంచినీళ్ళు త్రాగి మళ్ళీ ప్రయాణం సాగించేడు.

ఇల్లు చేరేసరికి చాలా పొద్దుపోయింది. ఎక్కడికి వెళ్ళాడా అని అమ్మ ఆదుర్దా పడుతుంది. భార్య లక్ష్మి అలాగే ఎదురుచూస్తూ గుమ్మంలో నుంచుంది. పది రోజులు గడిచాయి. ఒక శుభ సమయంలో పోస్టు మ్యాన్ వచ్చి కవరిచ్చి వెళ్ళాడు. కవరు చించి చదివి ఆకగా ఏమిటా అని ఎదురు చూస్తున్న అమ్మకు లక్ష్మికి ఇంటర్వ్యూ వచ్చిందని ఆ విషయం ఏమిటో విపులంగా చెప్పేడు అమ్మ ఉద్యోగం వచ్చినట్లే మురిసి పోయింది లక్ష్మి కళ్ళు వింతగా మెరిశాయి. వచ్చే సోమ వారం టౌనుకు ప్రయాణం కావాలి చేతిలో చిల్లిగవ్వ లేదు. ఎంత వద్దంటున్నా లక్ష్మి తన కమ్మలు తీసి యిచ్చింది ఎంత చెప్పినా వినలేదు. అమ్మ కూడా పట్టు కెళ్ళు నాయనా! ఉద్యోగమే రావాలి కాని లక్ష్మికి కమ్మలకేం కొదువ అంది ఇష్టం లేకపోయినా అవ సరం కొద్దీ ఎంతో కష్టంగా పట్టుకెళ్ళి షావుకారు పావకాలు చేతిలో పెట్టేడు. పావకాలు జాలి తలచి దానాధర్మం యిచ్చినట్టు, ఎంతో సాయం చేసినవాడిలా ముఖం పెట్టి పది రూపాయలు చేతిలో పెట్టేడు. పది రూపాయల్లో ఒక రూపాయి తీసి ఒక పెనామా బ్లేడు, సన్‌లైట్ సోపు ఒకటి, కొద్దిగా కాఫీపొడి పంచ దార ఇంటికి పట్టుకెళ్ళేడు. కొన్నాళ్ళుగా పని లేక విశ్రాంతి తీసుకొంటున్న సగం తుప్పు పట్టిన చదువు సాగించిన రోజుల్లో కొన్న తన పాత రేజరు సెట్టు బైటకుతీసి దులిపి గడ్డం నున్నగా గీసేడు. అమ్మకు కాఫీ పెట్టమని చెప్పి ఉన్న వాటిలో కాస్త ఒక జత మాసి పట్టు తెల్లగా సోపుతో మళ్ళీ వుతుక్కొని వుతికి [illegible]



# కళ్ళజోడు – కాళ్ళజోడు

ఫోటో : శ్రీ ఇవటూరి విశ్వేశ్వరరావు

గంజి కూడా పట్టించి బాగా ఆరిన తర్వాత చెంబులో నిప్పులు పోసిపోసి చక్కగా ఐరన్ చేసి మడతలు నలక్కుండా ఇంటర్వ్యూ నాటికి భద్రంగా దాచేడు. ఆ రోజు అమ్మ కాఫీ పెట్టింది. లక్ష్మి చెవి విరిగిన కప్పులో కాఫీ పట్టుకు ఎదురుగా నుంచోని నవ్వుతూ చేతికి అందించింది. ఆనందంతో పొంగిపోతూ కప్పులో కాఫీ ఖాళీ చేస్తున్నాడు కానీ ఆపేవరకూ. అమ్మ సంబరంగా చూస్తూంది. ఆ రోజు అంతా ఆనందంగా గడిచింది.

సోమవారం. తెల్లవారుజామునే లేచి శుభ్రంగా స్నానంచేసి సొంతంగా సాపుచేసిన ఇస్త్రీబట్టలు ధరించి కావాల్సిన కాగితాలు భద్రంగా కవరులో వుంచి అమ్మకు నమస్కరించి బైలుదేరేడు. అమ్మ లక్ష్మిని ఎదురు రమ్మంటే లక్ష్మి గుమ్మంలోకి ఎదురువచ్చింది. సంతోషంగా సాగిపోయేడు. ఇంటర్వ్యూ జరిగేచోటుకు

ఒక అరగంట ముందే చేరేడు. పది కాలేలు అయ్యేసరికి కొంతమంది వచ్చారు. ఒక్కొక్కళ్ళే పిలిచి వాళ్ళ చిత్తం వచ్చినట్లు ఏవో నాల్గు ప్రశ్నలువేసి మూడూ నాల్గు నిమిషాల్లో పంపేస్తున్నారు. అడవలు ఎప్పుడు వస్తుందో అని కాటికాడ పక్కలా కాచుకు కూర్చున్నాడు. పన్నెండు అంది. ఇంటర్వ్యూ ఆపి దొరలు భోజనాలకు లేచి కార్లెక్కి వెళ్ళిపోయారు. మళ్ళీ రెండింటికి వస్తారట. ఉన్న వూరువాళ్ళు ఇళ్ళకు వెళ్ళేరు తిండికి. ఉన్నవాళ్ళు హోటళ్ళకు బైలుదేరారు సర్దాగా. అంతా పోగా తనూ, తన ప్రక్క ఒక కుక్క ఆకలితో అక్కడ మిగిలేరు. ప్రక్కన వున్న కొళాయివద్ద కాళ్ళు చేతులు కడుక్కొని ఎదురుగావున్న కాంటీన్‌లో ఒక రొట్టెముక్క కొనుక్కొని కొంత తనతిని కొంత ఆ కుక్కకు వేసి, అన్ని కాసినీళ్ళు త్రాగి కడుపు నింపుకొని చల్లగా వున్న ఆ చెట్టుక్రింద చేరాడు. రెండు కావస్తుంది. ఒక్కొక్కరే మరల చేరుకుంటున్నారు. సరిగ్గా రెండింటికి మళ్ళీ ఇంటర్వ్యూ మొదలెట్టారు. చివరింటికి వచ్చిం దాతని వంతు. ఏవో నాల్గు ముక్కలు అడిగి, అలా పక్కనపెట్టుకొని చూచి, పేరో నోటు చేసుకొని, అంత అవస్థపడి వచ్చి పోక వెళ్ళిన ముక్తసరిగా మూడు నిమిషాల్లో ముగించి పంపిస్తున్నారు. అంతా అయిందని నాకే వున్నారు. తనూ సంతోషంగానే వున్నాడు. ఎవరి మాటకు వారు తమకే వచ్చినట్లు సంబర పడ్డారు. ఆనందంగా ఇంటికి బైలుదేరాడు. ఇల్లు చేరేసరికి బాగా రాత్రి అయింది. జరిగిన విషయాలన్నీ పూస గుచ్చినట్లు చెప్తూవుంటే అమ్మ, లక్ష్మి సంబరంగా విన్నారు. అమ్మ బాబోయి ఉద్యోగం వచ్చేయాలని పొంగిపోయింది. కష్టాలు తీరినట్లు కొత్తగా పెట్టబోయే కాపురం గురించి కలలు కంటూ లక్ష్మి కమ్మగా నిద్రపోయింది.

కాలచక్రం తిరిగిపోతూంది. తను ఆనాటి నుంచీ పోస్ట్‌మాన్ సుబ్బయ్య వచ్చేవేళకు వీధి అరుగుమీద ఎదురుచూస్తూ కూర్చుంటాడు కాని పోస్ట్ సుబ్బయ్య ఇంటింటి దగ్గరా ఆగి అందరికీ ఏవో అందించి వెళ్ళిపోతూంటాడు. తనకేసి చూడనైనా చూడడు. ప్రతి రోజూ అలా ఆ దారిన పోస్ట్ సుబ్బయ్య కాకి పాటు కాళ్ళు కదిలిపోతూంటాయి. ఆకగా ఆ అరుగుమీద ఆ అరు కళ్ళు సుబ్బయ్య కోసం ఎదురు చూస్తూనే వుంటాయి.